بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ نَحۡمَدُهٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِهِ الۡكَرِيۡمِ وَعَلٰی عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 4.8.2017 (TELUGU)**

# ఆదర్శవంతమైన సోదరభావము, కృతజ్ఞత భావములు పరస్పరం ఏర్పడుట కూడ వార్షిక సభ ఉద్దేశములలో ఒక ఉద్దేశము

# వార్షిక సభ ఇంగ్లాండ్ శుభ ముగింపు

# సభలో పాల్గొన్న గౌ॥ అథితుల విశ్వాసభరిత ప్రతిస్పందనలు

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 4.8.2017 తేదీన హదీఖతుల్ మహ్దీ, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

వార్షిక సభ ఇంగ్లాండ్ గత వారం సఫలముగా ముగియడం అల్లాహ్ తఆలా శుభము, ఉపకారమే. వార్షిక సభ మూడు రోజులు మనము అల్లాహ్ తఆలా శుభములు, అనుగ్రహముల దృశ్యములను తిలకించితిమి. అల్లాహ్ తఆలా సహాయము, శుభము అనుక్షణం అవతరించుచున్నట్లు పాల్గొన్న ప్రతి ఒక్కరు అనుభవించియుండిరి. ఇందుకు మనము అల్లాహ్ తఆలాకు ఎంత కృతజ్ఞత తెలిపినా తక్కువే. సేవకులు కూడ కృతజ్ఞత తెలుపవలెను, అల్లాహ్ తఆలా శుభములను అధికాధికముగా ఆకర్షించుటకు పాల్గొన్నవారు కూడ కృతజ్ఞులుగా యుండవలెను. పాల్గొన్న వారికి సేవకులు కృతజ్ఞత తెలుపవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పరస్పరం ఆదర్శవంతమైన సోదరభావము, కృతజ్ఞత భావములు ఏర్పడుట వార్షిక సభ ఉద్దేశములలోని ఒక ఉద్దేశము. మనము స్వంత వారితో, ఇతరులతో వ్యక్తపరచుచున్న ఈ ఆప్యాయత, సోదరభావ భావములే వచ్చే అథితిని ప్రభావితం చేయును. విద్యా, ధార్మిక కార్యక్రమముల పట్ల ప్రతి అహ్మదీ ఆచారణాత్మక ఆదర్శము ఇతరులను గట్టిగా ప్రభావితం చేయుచుండును. ఇస్లాం నిజమైన బోధన ఉదాహరణ మాకు సభలో కనిపించినది. తద్వారా మేము చాలా ప్రభావితమైనామని వారు తెలుపుతారు కూడ. వచ్చే ఇతర అథితులు తమ అభిప్రాయములను కూడ తెలుపుతార. ఈ వాతావరణమును చూచి వారు వ్యక్తపరచిన కొన్ని అభిప్రాయములను నేనిప్పుడు ప్రస్తావింతును. ఇదే ఇస్లాం బోధన అయినచో ఈ బోధన ప్రపంచములో వ్యాపించవలసిన అవసరమున్నదని వారు ఖరాఖండిగా అభిప్రాయపడిరి.

బేనిన్ మాజీ విదేశీ వ్యవహారాలు, అధ్యక్షుని సలహాదారులైన మర్యమ్ బోనీ జిలాలూ గారిట్లు తెలిపిరి. ఈ సభ వలన అహ్మదియ్యా జమాఅత్‌ను క్షుణ్ణంగా పరిశీలించే అవకాశము నాకు లభించినది. సభ ఏర్పాట్లతో నేను చాలా ప్రభావితమైనాను. సేవకుల నిర్వహన ప్రామాణికము ఎంతో ఉత్తమముగా యుండెను. సేవకుల వినమ్రత చూచి నేను ఆశ్చర్యానికి గురైనాను. ఏర్పాట్లను అన్ని కోణములలో పరిశీలించాను. ఇంత పెద్ద సభలో ఎలాంటి లోపము కనిపించలేదు. సేవకులను నేను చూచినప్పుడు చిన్నా పెద్దా, వృద్ధుడు, యువకుడు, స్త్రీ పురుషులు ప్రతి శ్రేణికి చెందిన వారు ఇతరులకు విశ్రాంతి కల్పించుటకు ప్రయత్నించుచుండిరి. తన సౌకర్యమును మరచి ఇతరులకు వసతులు, సౌకర్యము అందించుటకు ప్రతి ఒక్కరు ప్రయత్నించుచుండెను. అహ్మదియ్యత్ తెలిపే ఇస్లాం మాత్రమే

ప్రపంచానికి శాంతిని అందించవచ్చును. ప్రపంచ సమస్యల పరిష్కారము ఇందులోనే గలదు. స్త్రీలకు ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఇచ్చిన ఉపన్యాసము ఆలోచించుటకు గట్టిగా ప్రభావితము చేసెను. ఇతర ముస్లిముల దృష్టిలో స్త్రీ స్థాయి ఒక బానిస కంటే ఎక్కువ లేదు. కాని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ తమ ఉపన్యాసములో స్త్రీలను శిక్షకురాల్లు అని పేర్కొన్నారు. ప్రపంచ భవిష్యత్తు అయిన భావితరాల సంస్కరణ, శిక్షణను వారి విధులలో చేర్చెను.

గోయిటె మాలా జాతీయ పార్లమెంట్ సభ్యులు అలీనా కెలస్ తమ అభిప్రాయములను ఇట్లు తెలిపిరి. సభలో పాల్గొనడం ఒక విచిత్ర, ఆశ్చకరమైన అనుభవముగా మిగిలెను. ఇస్లాం మతము, అహ్మదియ్యా జమాఅత్ గురించి నా అభిప్రాయములలో గొప్ప మార్పు ఏర్పడెను. ఇస్లాం ఉగ్రవాదము, ద్వేషమును బోధించునని ఇస్లాం గురించి మీడియా అతి సత్యదూర, భయానక చిత్రమును సృష్టించెను. కాని ఈ సభలో ఇస్లాం నిజమైన ఆచరణాత్మక బోధన చిత్రమును తిలకించు అవకాశము మాకు లభించినది. సేవకులు వేలాది అతిథులకు చేయుచున్న సేవ విచిత్ర దృశ్యమును తలపించుచుండెను. ఇస్లాం శాంతియుత, అందమైన బోధన ఆలోచనతో నేను తిరిగి పోవుచున్నాను.

ఇదే విధముగా కోస్టారీకా జాతీయ విశ్వవిద్యాలయ ఆచార్య స్రీజీవ్‌మాలా సభలో పాల్గొన్నారు. వారిట్లు తెలిపిరి. ఇస్లాం క్రొత్త చిత్రమును నేను ఈ సభ ద్వారా చూచితిని. సరస్పరం ప్రేమానురాగము, ఆప్యాయతలో సాటిలేని ముస్లిములలోని ఒక జమాఅత్‌ను చూచితిని. ఇది విశ్వాస ఆచరణాత్మక చిత్రమును చూపుచున్నది. ఇస్లాం బోధనలను ఆచరణాత్మకంగా అహ్మదియ్య జమాఅత్ ప్రవేశపెట్టుచున్నది, తమ నినాదమును యదార్థముగా ఆచరించుచున్నదని నేను తిరిగి పోయిన తరువాత నా మిత్రులకు, విద్యార్థులకు తెలుపుతాను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. వచ్చిన వీరు మన ప్రచారమునకు కారకులైతారు.

కోస్టారీకా సభ్యులు పార్లమెంట్ సలహాదారులు డగ్లస్ మోంటీ రూసు ఇట్లనిరి. వార్షిక సభలో నేను అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసములను ఎంతో శ్రద్ధతో విన్నాను. తమ శత్రువులను క్షమించినచో కుట్ర, కోపము నుండి హృదయము పవిత్రమగుననే ఉపదేశము నన్నెంతో ప్రభావితం చేసెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకందించిన బోధన ఇది. ప్రపంచములో శాంతి స్థాపనకు ఇదే పునాది వేయవచ్చును. ఆధ్యాత్మికంగా, ఆచరణపరంగా ఈ ఉపన్యాసములతో నాకు చాలా ప్రయోజనము కలిగెను. ఇస్లాం నిజమైన బోధనలు, వాటి ఆచరణ చిత్రమును చూచుటకు ఈ సభలో మాకు అవకాశము లభించెను.

సభలో ఒక క్రోషియన్ మహిళ కెత్రీనా సాలిక్ గారు పాల్గొనిరి. గతములో నేను చర్చిలో నన్‌గా పని చేశాను. ఇప్పుడు సత్యాన్వేషణలో యున్నాను. సభ వాతావరణము, జమాఅత్ గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలు, ఇతర సమాచారము నా మెదడుకు కాంతి ప్రసాదించెను. సత్యాన్వేషణ ప్రయాణము త్వరలోనే తన గమ్యమునకు చేరునని నేను భావించుచున్నాను. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసములు నా ఆలోచనపై గట్టి ప్రభావము వేసెను.

క్రోషియా నుండి దంపతులిద్దరు వచ్చిరి. పెద్ద వయస్కులు. గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడ వచ్చిరి. భోటిలో వారు నాతో ఇట్లనిరి. గత సంవత్సరం మేము ఒక సాధారణ ముస్లిములుగా పాల్గొంటిమి. ఈ సంవత్సరం మేము అహ్మదీ ముస్లిములుగా సభలో పాల్గొన్నాము.

అనేక అథితుల అభిప్రాయములను హుజూరె అన్వర్ తెలిపిన తరువాత ఇట్లనిరి. ఇతరులపై పడుచున్న మన జమాఅత్ ప్రభావమును సంవత్సరమంతా కూడ కొనసాగించుటకు ప్రయత్నించవలెను. కొన్ని రోజులు మాత్రమే చూపించక ఈ ప్రభావమును సదా కొనసాగించుట ప్రతి అహ్మదీయుని ముఖ్యమైన బాధ్యత.

ఇతరుల కొన్ని అభిప్రాయములివి. తమ ప్రభుత్వముల నాయకులు ప్రాతినిధ్యం వహించుచు కొందరు ముస్లిములు కూడ పాల్గొన్నారు. వారిలోని ఒకరిద్దరి అభిప్రాయములను తెలుపుతాను.

గనీకనాకరి జాతీయ అసెంబ్లీ ఉపాధ్యక్షులైన అల్‌హాజ్ ముహమ్మద్ వసీమ్ గారిట్లనిరి. హజ్ చేయు అనుగ్రహము కూడ నాకు లభించెను. అనేక ఇస్లామీయ దేశముల ధార్మిక కార్యక్రమాలలో పాల్గొన్నాను. కాని ఇంత గొప్ప, ప్రశంసించదగ్గ ఏర్పాట్లను నేనెక్కడ చూడలేదు. మేమిక్కడ చూచినదే ఇస్లాం నిజమైన స్ఫూర్తి. మీరు తమ పనులలో అందరికంటే ముందున్నారు. మీరే సన్మార్గములో యున్నారు. మీ వెనుక దైవహస్తమున్నదని నాకు నమ్మకం గలదు.

సీరాలియోన్ పార్లమెంట్ సభ్యులు అలీ కలా గారిట్లు తెలిపిరి. అహ్మదియ్యత్ మాత్రమే ఇస్లాం నిజమైన చిత్రము. శాంతి స్థాపనకు అహ్మదీయులు చేయుచున్న కృషి ఎంతో గౌరవించదగ్గది. నేడు ఇస్లాం పేరును ప్రతిచోట ఉగ్రవాదముతో జోడించుచున్నారు. కాని అహ్మదీయులు ఈ భావము పొరపాటని నిరూపించుచున్నారు. సభ ఏర్పాట్లు ఎంతో గొప్పగా యుండెను. చిన్న చిన్న పిల్లలు కూడ సేవకు నియుక్తులై యుండిరి. ఈ దృశ్యము ఎంతో స్ఫూర్తిదాయకంగా యుండెను. అహ్మదియ్యా జమాఅత్ సత్యమును నిరూపించుటకు నా దృష్టిలో ఈ దృశ్యము సరిపోవును.

తుర్కమానిస్తాన్ నుండి ఒక మిత్రుడు అబ్దుర్రషీద్ గారు పాల్గొని ఇట్లు తెలిపిరి. లండన్ వచ్చినప్పటి నుండి స్వంత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయత, ప్రేమానురాగ వాతావరణములో యున్నట్లు నేనున్నాను. అల్లాహ్ తఆలా అన్వేషణలో నేను నా జీవితమును గడిపితిని. కాని ఇక్కడికి వచ్చిన తరువాత మాత్రమే అల్లాహ్ తఆలాను పొందాను. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచ బైఅత్ గొప్ప వేడుకలో పాల్గొని బైఅత్ చేయు అనుగ్రహము పొందినాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆప్యాయత, సోదరభావ దృశ్యములను చూచి కొందరు క్రొత్త అహ్మదీయుల విశ్వాసము దృఢపడును. క్రొత్తగా బైఅత్ చేసిన ఒక మహిళ జమైకా నుండి వచ్చిరి. వారిట్లనిరి. వార్షిక సభలో ఖలీఫతుల్ మసీహ్ ఉపన్యాసములు, ప్రపంచ బైఅత్ ప్రత్యేకంగా ఒక గొప్ప అనుభూతిగా మిగిలెను. నిస్వార్థముగా సేవలందించుచున్న సేవకులను చూచి ఇదొక దైవ జమాఅత్ అని, వర్తమాన ఖలీఫాకు నేరుగా అల్లాహ్ తఆలా నుండి సహాయ సహాకారము గలదని భావించితిని.

ఇతరులపై ప్రపంచ బైఅత్ కూడ ప్రభావము చూపును. క్రోషియన్ జాతీయ పార్లమెంట్ సభ్యులు సభలో పాల్గొనిరి. ప్రపంచ బైఅత్ వేడుక నన్ను చాలా ప్రభావితం చేసెనని ప్రపంచ బైఅత్ పేరున తెలిపిరి. క్రైస్తవ ధర్మ faithly confirmation వేడుకలో నేను చాలా సార్లు పాల్గొన్నాను. కాని అహ్మదియ్యా జమాఅత్ ప్రపంచ బైఅత్‌లో చూచిన వినమ్రత భావములు, ధర్మము పట్ల విశ్వసనీయత సంకల్పము చాలా విచిత్రమైనది, ఆశ్చరకరమైన అనుభవము. దీనిని నేను జీవితాంతం మరచిపోలేను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మన వైపు మీడియా శ్రద్ధ కూడ ఏర్పడినది. సభ వాతావరణముతో ప్రభావితమై

ఇస్లాం గురించి సరియైన వార్తలు ప్రచురించక మరో మార్గము వారికి లేదు. బోలియోయా జాతీయ న్యూస్ చానల్ ఒక జర్నలిస్ట్ తమ అభిప్రాయములను ఇట్లు వెల్లడించెను. ఇస్లాం స్త్రీలను విస్మరించును, వారు ప్రాముఖ్య రహితులని పశ్చిమ దేశములు భావించును. కానిక్కడ గొప్ప సఫలములు అందుకున్న స్త్రీలకు అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ బహుమానములు బహుకరించుచున్నట్లు నేను తిలకించితిని. ప్రతి స్త్రీని విడి విడిగా ఆహ్వానించుచున్నారు. తరిగిపోయిన తరువాత ఈ విషయమును నా పత్రికలో తప్పక వ్రాయాలనే గట్టి కోరిక నా మనసులో కలిగినది. కేవలం స్త్రీలనుద్దేశించి ప్రపంచములో ఎక్కడైనా ఒక మార్గదర్శి ఉపన్యాసము చేసినాడా! చేయనే చేయ లేదు.

బోలియో నుండి ఒక పత్రికా విలేఖరి కార్లోస్ జమి రియాస్ గారిట్లు తెలిపిరి. శాంతి స్థాపన కొరకు అహ్మదియ్య జమాఅత్ ఉత్సాహము, ఇందుకు ప్రయత్నములు అన్నిటికంటే ఎక్కువ నన్ను ప్రభావితం చేసెను. నేటి కాలములో అత్యంత ముఖ్యమైన సందేశమిది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. సభ వాతావరణము, సేవకుల ప్రభావము ప్రతి నిజాయితీపరున్ని ప్రభావితం చేయును. ఇస్లాం మౌన ప్రచారములో భాగస్వాములైన సేవకులు, పాల్గొన్నవారికి అల్లాహ్ తఆలా సత్ఫలితము ప్రసాదించుగాక! ప్రెస్ కూడ అధిక కవరేజ్ ఇచ్చెను. మీడియా ద్వారా వార్షిక సభ గురించి 358 వార్తలు ప్రచురితమైనవి. ఈ సంఖ్య ఇంకా పెరుగుచున్నది. ఇక కనీస అంచనా ప్రకారము 120 మిలియన్ కంటే ఎక్కువ ప్రజలకు సందేశమందినది. ఆఫ్రికాలో కూడ వార్తలు ప్రచురితమైనవి. ఆఫ్రికా ఎమ్.టి.ఏ.కాక ఇంకా 10 చానల్లు వార్షిక సభ ప్రసారాలను చూపెను. వివిధ దేశములలో 150 గం॥ల కంటే ఎక్కువనే కవరేజ్ అయినది.

మన బాధ్యతలను మనము సదా నిర్వర్తించువారిగా అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా శుభములను ఆకిర్షంచుటకు సదా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుచు తమ కర్తవ్యములను చెల్లించువార మగుదుము గాక!

ఖుత్బా జుమా చివరలో ఈ క్రింది ముగ్గురి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదవింతునని హుజూరె అన్వర్ ప్రకటించిరి. (1) హజ్రత్ నవాబ్ అమ్తుల్ హఫీజ్ బేగం – నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ దంపతుల కుమార్తె గౌ॥ రాకుమారి జకియా బేగం గారు భర్త కర్నల్ మిర్జా దావూద్ అహ్మద్ గారు. (2) గౌ॥ మసూద్ అహ్మద్ తాహిర్ గారి కుమారులు గౌ॥ తారిక్ మసూద్ మురబ్బి సిల్సిల నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యాహ్ (3) గౌ॥ ఖలీల్ అహ్మద్ ముంగేరి గారి కుమారులు గౌ॥ షకీల్ అహ్మద్ మునీర్ మాజీ మిషనరి ఇంచార్జి ఆస్ట్రేలియా.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................